**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 23-12-2017.**

# ***పోలీస్ కమీషనర్ కార్యాలయంలో సెమీక్రిస్మస్‌లో పాల్గొని సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ కమీషనర్***

డిసెంబర్-25 క్రిస్మస్ పండుగ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్‌ను విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు పాల్గొని ప్రజలకు అలాగే విజయవాడ పోలీస్ సిబ్బంది మరియు అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులకు విజయవాడ పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రిస్మస్ పండుగ వేడుకను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకుని, ఉత్తమ ప్రమాణాలతో కూడిన విజయాలు సాధించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా క్రిస్‌మస్ కేక్‌ను పోలీస్ కమీషనర్ గారు కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, పరిపాలనా విభాగం ఏ.ఓ శ్రీ రాజాభాస్కర్ గారు, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి శ్రీ రమేషబాబు గారు, సిసిఆర్‌బి ఏసిపి శ్రీ రత్నం గారు పరిపాలనా విభాగం, సిసిఆర్‌బి, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --